# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణ సంస్థ

నెం.పి2.684(01)-ఆర్.యమ్.డబ్ల్యు.జి. రీజనల్ మేనేజరు వారి కార్యాలయము,
డబ్ల్యు.జి.రీజియన్.ఏలూరు.ది.29.06.16.

## పరిమిత ఉద్యోగ ప్రకటన

ఏ.పి.యస్.ఆర్.టి.సి. డబ్ల్యు.జి.రీజియన్‌లో ఈక్రింది షెడ్యూల్ కులముల(ఎస్.సి) మరియు షెడ్యూల్ తెగల(ఎస్.టి) బ్యాక్‌లాగ్ ఉద్యోగముల కొరకు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

(ఎ) డ్రైవరు ఉద్యోగముల కొరకు: షెడ్యూల్ కులముల(ఎస్.సి) మరియు షెడ్యూల్ తెగల (ఎస్.టి) బ్యాక్‌లాగ్ డ్రైవరు ఉద్యోగముల కొరకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నెలకు రూ.13,700 కన్సాలిడేటెడ్ వేతనంతో నియామకానికి షెడ్యూల్ కులముల (ఎస్.సి) మరియు షెడ్యూల తెగల(ఎస్.టి) మరియు షెడ్యూల తెగల (ఎస్.టి) అభ్యర్థుల ఎండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

| కేటగిరి | జనరల్ | స్త్రీలు |
|---|---|---|
| ఎస్.సి | 00 | 86 |
| ఎస్.టి | 32 | 35 |

### డ్రైవర్ ఉద్యోగమునకు అర్హత ప్రమాణాలు:

(ఎ). దరఖాస్తు చేయునాటికి హెచ్.యం.వి. మరియు హెచ్.జి.వి లేదా హెచ్.టి.వి నడుపుటకు అర్హత లైసెన్సు సర్వీసు 18 నెలలకు తక్కువ కాకుండా మరియు లైసెన్సు చెల్లుబాటులో ఉండాలి.

(బి) ఎత్తు 160 సెం.మీ. కన్నా తక్కువ ఉండరాదు.

(సి). ప్రాంతీయ భాష తెలుగు లేదా ఉర్దూ చదువుట వ్రాయుట వచ్చిఉండాలి.

(డి). 01.07.2016 నాటికి 22 సంవత్సరాల వయస్సు కన్నా ఎక్కువ మరియు 45 సంరాల వయస్సు కన్నా తక్కువ ఉండాలి.

(ఎఫ్) ఎస్.టి. మాజీ సైనికోద్యోగి అభ్యర్థులు కూడా అర్హులే.

(జి) రాష్ట్ర ఉత్తర్వు అనగా కంబైండ్ మెరిట్ పైన స్థానికేతరులకు మరియు స్థానికులు 20% మరియు స్థానిక అభ్యర్థులకు 80% అమలు చేయబడుతుంది.

(హెచ్) స్థానిక అభ్యర్థులు ఇప్పటి వరకు గత 7సం.ల కాలానికి తక్కువ కాకుండా తప్పనిసరిగా స్థానిక ప్రాంతానికి చెందినవారై ఉండాలి.

(ఐ) డ్రైవరు ఉద్యోగములకు దరఖాస్తు చేసుకొనుటకు వికలాంగులు అర్హులు కారు.

**దరఖాస్తుల అమ్మకము మరియు సూచనలు:**

(ఎ) ది.08.07.2016 నుండి ది.25.07.2016 వరకు దరఖాస్తు ఫారములను సమీప డిపో మేనేజరు వారి కార్యాలయము, ప.గో.జిల్లా నందు అన్ని పనిదినములలో ఉదయం10.30 గం. నుండి సాయంత్రం 17.00 గం. వరకు అమ్మబడును. అభ్యర్థులు రూ.100 చెల్లించి నిర్ణీతమైన దరఖాస్తు ఫారములను పొందవచ్చును. పూర్తిచేసిన దరఖాస్తులను 25.07.2016 సాయంత్రం 17.00గం. లోపు అదే కార్యాలయమునందు దరఖాస్తు అందచేయవలెను తరువాత చేరిన దరఖాస్తులు ఎట్టిపరిస్థితులలో పరిశీలింపబడవు. పోస్టలు జాప్యమునకు అభ్యర్థులదే పూర్తిబాధ్యత.

(బి). ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలవద్ద తమ పేర్లను నమోదు చేసుకొనివుండి సదరు ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీల ద్వారా ఈ ఉద్యోగాలకు స్పాన్సర్ చేయబడిన వారు కూడా రూ.100లు (వంద రూపాయిలు) చెల్లించి దరఖాస్తులను కొనుగోలు చేసి అవసరమైన అన్ని సర్టిఫికెట్ ప్రతులను జతపర్చి దరఖాస్తు చేయవలెను.

(సి) దరఖాస్తుతో పాటు దానియందు నిర్దేశించిన డాక్యుమెంట్లు, సర్టిఫికేట్స్ (ఉన్నయెడల) ధృవీకరించబడిన జిరాక్స్ కాపీలు మరియు సంబంధిత అభ్యర్థులు ఇప్పటివరకు గత 7.సంవత్సరములకు తగ్గని కాలమునకు సంబంధించిన నివాసధ్రువీకరణ పత్రము ఎమ్.ఆర్.వొచే జారిచేయబడినవి తప్పక జతచేయవలెను.

(డి) కుల ధృవీకరణపత్రము 6 నెలలోపు జారిచేయబడినదై తగిన రెవెన్యూ అధారిటి(ఎమ్.ఆర్.వొ స్థాయికి తగ్గకుండా) పొందినదై ఉండవలెను.

(ఇ) అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు, ధృవీకరణపత్రములు జతపరచని దరఖాస్తులను తిరస్కరించబడును.

(ఎఫ్) దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్సు, కమ్యూనిటి, ఎత్తు, వయస్సు ధృవీకరణ, విద్యార్హతులు మొదలగు అంశములకు సంబంధించి న వివరములను ఇంటర్వ్యూ సమయమున స్క్రూటిని కమిటిపరిశీలిస్తుంది. తదుపరి అర్హత కలిగిన అభ్యర్థులకు డ్రైవింగ్ పరిక్ష నిర్వహించి అందులో పొందే మార్కుల ప్రాతిపదికన తుది ఎంపిక జరుగుతుంది.

(జి) ఎంపికైనా అభ్యర్థికి ఎ.పి.యస్.ఆర్.టి.సి.చే నిర్దేశించబడిన మెడికల్ ఫిట్‌నెస్ పరిక్ష జరుగుతుంది.

(హెచ్) ఎవరి పేరున దరఖాస్తు తీసుకుంటే వారే దరఖాస్తు చేయవలెను, లేనిచో నిరాకరింపబడును.

(ఐ) సొంతచిరునామ గల రూ.5 పోస్టల్ స్టాంపు అతికించిన 20×10 సెం.మీ. సైజు రెండు కవర్లు జతచేయవలయును. వర్తమానము అందిన తరువాత అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్, డ్రైవింగ్ లైసెన్స్‌తో సహా ఎంపికకు హాజరుకావలసిఉంటుంది.

(జె) ఇటీవల తీయబడిన పాస్‌పోర్టు సైజు ఫోటోను గెజిటెడ్ ఆఫీసరుచే సంతకం చేయించి దరఖాస్తు ఫారంలో కుడివైపు భాగంన దానికి నిర్దేశించిన స్థలము లో అతికించవలయును.

(కె) ఎంపికైనా అభ్యర్థుల సేవలు నియామక రీజియన్‌లో ఉపయోగించబడును. అత్యవసర పరిస్థితులలో వారు ఇతర రీజియన్‌లలో కూడా పనిచేయుటకు సంసిద్ధులై వుండవలెను.

(యస్.ధనంజయరావు)
రీజనల్ మేనేజర్, డబ్ల్యు.జి.రీజియన్
ఏలూరు.